ప్రజాశక్తి
బుధవారం 13 నవంబర్ 2024
5
అనంతపురం

కాలవ శ్రీనివాసులుకు విప్

ప్రజాశక్తి-అనంతపురం

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు విప్ పదవి వరించింది. కూటమి పార్టీ సభ్యుల సమావేశం అనంతరం విప్ పదవులపై నిర్ణయం జరిగింది. అందులో అనంతపురం జిల్లా నుంచి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు విప్ పదవి వరించింది. 2014లోనూ ఆయన చీఫ్‌విప్‌గా పని చేశారు. అనంతరం మంత్రి పదవి వరించింది. ఈసారి మంత్రివర్గంలో చోటు ఉంటుందని భావించారు. కాని జిల్లాలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు. దీంతో ఆయనకు అవకాశం లభించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవి వస్తుందని ప్రచారం సాగింది. కాని అదీ వరించలేదు. ఇప్పుడు విప్ పదవుల్లో చోటు లభించింది.

పడకేసిన సాగునీటి ప్రాజెక్టులు

మట్టిలోపోసిన రూ.643.91 కోట్లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులన్నీ పడకేశాయి. ఆధునీకరణ పనులన్నీ మధ్యలోనే ఆగిపోయాయి. ఈ పనుల పురోగతి కోసం పెట్టిన వందల కోట్లు మట్టిలో పోసినట్టయ్యాయి. ఈ బడ్జెట్‌లోనూ ఆగిన పనులకు నిధులు కేటాయింపులు జరగలేదు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ కూడా ఇబ్బందికరంగా మారుతుండటం గమనార్హం. మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ ఆధునీకరణ, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ కలిపి మొత్తం రూ.1202.248 కోట్లతో పనులు చేపట్టగా రూ.643.91 కోట్లు ఖర్చు చేశారు. ఇంత ఖర్చు చేశాక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో సాగునీటి నిర్వహణ కూడా ఇబ్బందికరంగా మారింది.

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణను 2008లో చేపట్టారు. రూ.458.42 కోట్లతో చేపట్టారు. 80 కిలోమీటర్లు మేర కాలువ ఆధునీకరణ చేపట్టాల్సి ఉంది. దీని కోసం రూ.309.78 కోట్లు ఖర్చు చేశారు. అయితే 2019లో వైసిపి ప్రభుత్వమెచ్చాక పనులను రద్దు చేసింది. ఐదేళ్లపాటు పనిచేయడానికి వీల్లేకుండా ఉంది. ఈ పనులను నిలిపివేయడంతో సాగునీటి నిర్వహణ కూడా ఇబ్బందికరంగా మారింది. మిడ్‌పెన్నార్ డ్యామ్ నుంచి వెళ్లే దక్షిణ కాలువ ఆధునీకరణ రూ.509.158 కోట్లు వ్యయంతో చేపట్టారు. ఈ కాలువ ఆధునీకరణ కోసం రూ.158.13 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ పనులను చేపట్టేందుకు గడిచిన ఐదేళ్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఇప్పుడు ఈ పనులను ఏమి చేస్తారన్నది చూడాల్సి ఉంది. ఇక గుంతకల్లు బ్రాంచ్ కెనాల్‌కు రూ.234 కోట్లు వ్యయంతో పనులు చేపట్టారు. దీనికి రూ.176 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ తరువాత ఆగిపోయాయి. ఇలా మొత్తం రూ.643 కోట్లు ఖర్చు పెట్టారు. తక్కిన రూ.558 కోట్లు పనులు ఆగిపోయాయి.

నిర్వహణ అస్తవ్యస్తం

ప్రాజెక్టుల పనులను అర్థాంతరంగా మధ్యలో ఆపివేయడంతో కాలువల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. నీటి నిర్వహణ కూడా కొన్నిసార్లు ఇబ్బందికరంగా మారింది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ అయితే మరింత దయనీయంగా మారింది. కనీస మరమ్మత్తులకైనా రూ.35 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనావేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కాని నిధుల కేటాయింపులు బడ్జెట్‌లో చేపట్టలేదు. ఈ నిధుల్లేకుండా పనులు ముందుకు సాగుతాయా లేదా అన్నది చూడాల్సి ఉంది.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అపార్‌పై నిర్లక్ష్యం చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో అపార్ జనరేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ హెచ్చరించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం పాఠశాల విద్యాశాఖపై విద్యా, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుడైస్ 2024-25 కింద జిల్లాలో మొత్తం 3,70,767 మంది విద్యార్థులు ఉండగా, ఇప్పటివరకు 2,17,892 మంది విద్యార్థుల అపార్ జనరేషన్ పూర్తి అయ్యిందన్నారు. ఇంకా 1,52,875 మంది విద్యార్థులకు అపార్ జనరేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. అపార్ జనరేషన్ లో వెనుకబడి ఉండడం తగదన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని, వారికి అపార్ జనరేషన్ పనిని అప్పగించాలని డిపిఒను ఆదేశించారు. ప్రతి మండలాన్ని రెండుగా విభజించి ఇద్దరు ఎంఇఒలకు సగం చొప్పున పాఠశాలలను కేటాయిస్తూ సర్క్యులర్ ఇవ్వాలన్నారు. ఆధార్ కేంద్రాలు పూర్తి స్థాయిలే కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ ప్రొఫైల్ అప్డేషన్‌కి ఒకటి, అపార్ ఐడి జనరేషన్‌కు ఒక టీంలను, నామినల్ రోల్స్ కోసం ఒక టీంలను ఏర్పాటు చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు అపార్ జనరేషన్‌లో పురోగతి చూపించడంపై ప్రత్యేక దష్టి పెట్టాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఈవో ప్రసాద్ బాబు, డిపివో నాగరాజునాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బు కొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఎపిసి నాగరాజు, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపిఈడబ్ల్యుఐడిసి ఈఈ రమణారెడ్డి, డీఈఈ జయరాములు, సిఎంఒ గోపాల్, ఎఎంఒ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎం నాగరాజు, ఎంఈఓలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024వ బ్యాచ్ వైద్య విద్యార్థులు మంగళవారం నాడు ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ హాజరయ్యారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్య రావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎస్ఎస్.వెంకటేశ్వర రావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల బాధలను అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. వైద్య వత్తిలో ఉండడం అదృష్టంగా భావించాలన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-రాప్తాడు

మండలం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల గ్రంథాలయ శాఖ అధికారి వీర నారాయణరెడ్డి తెలియజేశారు. ఇందులో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు జీవిత విశేషాల స్మరణ, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19న మహిళలకు రంగవల్లులు, అల్లికల పోటీలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అటవీ భూముల సంరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలో ఉన్న అటవీ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు సిసిటిలను ఏర్పాటు చేసేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ రేంజర్ జగన్నాథం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అటవీ ప్రాంతం సుమారు 400 ఎకరాలు ఉందన్నారు. ఇందులో చాలా వరకు భూమి అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తోందన్నారు. అటవీ ప్రాంతం సంరక్షణలో భాగంగా ఈ భూభాగంలోకి ఎవరూ ప్రవేశించకుండా రహదారులను పూడ్చివేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు అటవీ ప్రాంతం చుట్టూ సిసిటిలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరలో ఫారెస్ట్ కు సంబంధించిన హద్దుల దిమ్మెలు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహార విత్తనాలు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహార విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. సుల్తాన్‌పేట అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, ఎంపీడీవో గంగావతి వీటిని అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ భారతి ఈవోఆర్డీ శైలజారాణి, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మణాళిని, అంగన్వాడీ కార్యకర్త రేణుక పాల్గొన్నారు.

పారదర్శకంగా పశుగణన

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

క్షేత్రస్థాయిలో పశుగణానను పారదర్శకంగా చేపట్టాలని ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్ సూచించారు. 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం మండలంలోని పశు కేంద్రాలను డిప్యూటీ డైరెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. రాయదుర్గం మండల పరిధిలోని 74 ఉడేగోళం, వద్రహొన్నూర్, ఆవులదట్ల, మారేంపల్లి గ్రామాలను సందర్శించారు. పశుగణన చేసే అధికారులు పశువుల జాతులు, వయసు నమోదు చేసే సమయంలో తప్పులు లేకుండా రాయాలన్నారు. ఆవులదట్ల పశువుల ఆసుపత్రి, 74 ఉడే గోళంలో రైతు సేవా కేంద్రాన్ని, పశు వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగలింగేశ్వర రెడ్డి , పశు వైద్యాధికారులు నవీన్ కుమార్, శిరీష, సూర్యనారాయణ రెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జపాన్ బృందంతో జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి భేటీ

జపాన్ బృందంతో జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శన రావు మంగళవారం జపాన్ బందంతో విజయవాడలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియుఎ పరిధిలో 16 వివిధ యూజీ కోర్సులు, 28 పీజీ కోర్సులు, 05 ఫార్మసీ యూజీ కోర్సులు, 05 పీజీ ఫార్మసీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. నాలుగు అనుబంధ కళాశాలలు, 67 ఇంజినీరింగ్ కళాశాలలు, 36 ఫార్మసీ కళాశాలలు, 12 ఎంబీఏ, ఎంసిఎ కళాశాలలు ఉన్నాయన్నారు. ప్రపంచంలో ఉన్న ఐసీసీర్ దేశాల విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ ఒప్పందాల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ అధ్యాపకుల సామర్థ్యాలు మెరుగు పరచడం కోసం విశ్వవిద్యాలయంలో అనేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జపాన్ బందంలో టొయామా డిస్ట్రిక్ట్ తరపున పరిశ్రమల వ్యవహారాల డైరెక్టర్, హాంగో యు మిస్, టొయామా తరపున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల చూసే ఐ టొబో, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్ ట్రేడ్ మురాటా, అకిరో యొకాటా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మూడు రోజుల్లోగా సమస్యలు పరిష్కారం చేయకపోతే దశలవారీ ఆందోళనలకు సిద్ధపడతామని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో మేయర్, కమిషనర్లతో జరిపిన చర్చల్లో ఈమేరకు తేల్చి చెప్పారు. ఈ చర్చలలో మేయర్ మహమ్మద్ వసీం, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై నాయకులు వెంకటనారాయణ, మూర్తుజా, నాగభూషణం మాట్లాడుతూ అధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికుల సమస్యలు గాలికి వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఎక్స్‌గ్రేషియా రూ.రెండు లక్షలు ఇవ్వాలన్నారు. పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. పనిముట్లు, యూనిఫాం, కొబ్బరినూనె చెప్పులు ఇవ్వాలన్నారు. రెగ్యులర్ కార్మికులకు సరెండర్ లీవులు బకాయి, అడిషనల్ వర్కర్స్‌కు సంబంధించి బకాయి ఉన్న మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను మూడు రోజుల్లోగా పరిష్కారం చేయకపోతే దశలవారి ఆందోళనలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, కోశాధికారి లక్ష్మీనరసమ్మ, కమిటీ సభ్యులు ఆనంద్, కమల్ పాల్గొన్నారు.

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

'ఉపాధి' పనులకు ఆటంకం

అధికారులపై అధికార పార్టీ నేతల పెత్తనం.! - కూలీలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల కల్పనపై అధికార పార్టీ నేతల పెత్తనం కన్పిస్తోంది. పనులను ఎవరిని అడిగి పెట్టారు అంటూ ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడు అధికారులను ఇటీవల నిలదీస్తున్నట్లు తెలుస్తోంది. ఆ నేత నిలదీతో అధికారులు ఈ పనులను నిర్వహించలేక తలలు పట్టుకుంటున్నారు. గత కొంత కాలంగా ఉపాధి పనులు లేక కూలీలు అవస్థలు పడుతున్నారు. ఇలాంటి సమయంలో ఉపాధి పనులు కల్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తుంటే ఓ నాయకుడు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధి పనులు కొనసాగాలంటే ఆ నాయకుని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలనే వాదన విన్పిస్తోంది. గత కొంత కాలంగా ఇక్కడ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిక విషయంలో తెలుగుదేశం పార్టీ లోని రెండు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో పెత్తనం కొనసాగుతోంది. తమకు కావాలంటే తమకంటూ రెండు వర్గాల నేతలు పట్టుపట్టారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఉపాధి పనులు కల్పించేందుకు అధికారులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఈ ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఉపాధి సిబ్బంది ఈ ప్రాంతం నుంచి బదిలీపై వెళ్దామన్న ఆలోచనతో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఉపాధి హామీ పథకం కింద ముందుగా 100 రోజులు పనులు పూర్తయ్యే వరకు కూలీలకు పనులు కల్పిస్తామని అధికారులు భావిస్తున్నా అధికార పార్టీ నేతల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఏమి చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత చాలా మంది ఆ పార్టీ నేతలు సర్పంచి స్థానం కోసం పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే వారి పరిధిలో పట్టుసాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంపిలో తమ పంతమే నెగ్గాలంటూ భీష్మించుకుని కూర్చొంటున్నారు. ఈ నేతల తీరుతో ఉపాధి కూలీలకు పనులకు దూరం అవుతున్నారు.

పనులు కల్పనలో ఇబ్బందులున్నాయ్..

షబ్బీర్, ఎపిఒ షబ్బీర్

మండల వ్యాప్తంగా కూలీలందరికీ ఉపాధి కల్పించాలన్నదే తమ లక్ష్యం. అందుకు కావాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు నాయకుల ఒత్తిడి వల్ల ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నాం.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

యథేచ్ఛగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మండల వ్యాప్తంగా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయి. బెల్ట్‌షాపులకు అనుమతులు లేకపోయినా అన్ని గ్రామాల్లోనూ వీటి అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చింది. సర్కారు మద్యం దుకాణం నిర్వహించే విధానానికి స్వస్తి పలికి ప్రయివేట్ వ్యక్తులు మద్యం షాపులు నిర్వహించేందుకు అవకాశం కల్పించింది. షాపులు దక్కించుకున్న వారు వారి వ్యాపారాలను పెంచుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. అనుమతి పొందిన మద్యం షాపులకు అనుబంధంగా బెల్ట్ షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేసి వాటి ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు బెల్ట్‌షాపుల నిర్వహణపై చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బెల్టు షాపుల్లో అమ్మేందుకు మద్యాన్ని విక్రయిస్తున్న మద్యం షాపు యజమానులపై కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదు. గ్రామాల్లో బెల్ట్‌ను ఇలాగే ప్రోత్సహిస్తే మద్యం ఏరులై పారి పేదల జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేద్దాం

ప్రజాశక్తి-ఉరవకొండ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటి నివారణకు కలిసికట్టుగా కషి చేద్దామని జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సీజనల్ వ్యాధుల నివారణపై సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పావని, ఏఎంవో సత్యనారాయణ, రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి గిరిధర్ రెడ్డి, సిహెచ్ఒ రంగయ్య, సూపర్‌వైజర్ శేఖర్ పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్నల్ క్వాడ్ ఏడీఏ వెంకటరాముడు హెచ్చరించారు. మంగళవారం నాడు విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్లు, విడపనకల్లు గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పిన్నయ్యతో కలిసి తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంచిన దాదాపు రూ.5 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

సాగునీటి కేటాయింపులపై పున:సమీక్షించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

బడ్జెట్‌లో సాగునీటికి నిధుల కేటాయింపుపై ప్రభుత్వం పున:సమీక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో హంద్రీనీవాకు గతం కంటే నిధులు పెంచడాన్ని సిపిఎం జిల్లా కమిటీ స్వాగతిస్తుందన్నారు. పెంచిన నిధులను నిర్దిష్ట కాల పరిమితిలోపు ఖర్చు చేసి జిల్లా వ్యవసాయాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధికి ఏడు వేల కోట్లు అవసరం కాగా వెయ్యి కోట్ల లోపు మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. జిల్లాకు జీవనాడిగా ఉన్న హెచ్ఎల్‌సి స్టేజ్ 1, స్టేజ్ 2 పనుల కోసం రూ.792 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించగా కేవలం రూ.28.2 కోట్లు మాత్రమే కేటాయించడంపై పున్ణసమీక్ష చేసి నిధులు పెంచాలన్నారు. హెచ్ఎల్‌సి ఆయకట్టు రైతులు కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలను బడ్జెట్ ప్రతిపాదనలు నీరుగార్చాయన్నారు. గత ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన హెచ్ఎల్‌సి ఆధునీకరణ పనులను పూర్తి చేస్తామని కూటమి నేతలు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారన్నారు. బడ్జెట్లో అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించలేదన్నారు. తుంగభద్ర డ్యాంను రక్షించుకునేందుకు కొత్త గేట్లను తక్షణం ఏర్పాటు చేయాల్సి ఉండగా దీనికి అవసరమైన నిధుల గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విచాకరం అన్నారు. బొమ్మనహాల్ మండలంలో 15 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన ఉంతకల్లు రిజర్వాయర్ గురించి ఆర్థిక మంత్రి మాట్లాడలేదన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పునకు రూ.6,700 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించగా రూ.867.75 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కావాలంటే ఈ నిధులు సరిపోవన్నారు. బిటి.ప్రాజెక్టు, పేరూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తారని రైతులు ఎదురు చూస్తున్నారని, ఆ మేరకు వీటికి నిధులు విడుదల చేయాలన్నారు. పిఎబిఆర్ కుడి కాలువ, యాడికి కాలువ, సుబ్బరాయ సాగర్ పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ చర్చల సందర్భంగా జిల్లా ఎంఎల్ఎలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి రూ.7 వేల కోట్ల నిధులు రాబట్టాలని కోరారు.

రబీ విత్తన వేరుశనగ కోసం నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

2024 రబీ సీజన్‌లో వేరుశనగ సాగు చేసే రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేంద్ర సూచించారు. అర్ధ ఎకర ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగు, ఒక ఎకరా ఉన్న రైతులకు రెండు 30 కేజీల బ్యాగులు, ఎకరా పైగా పొలం ఉన్న రైతులకు మూడు 30 కేజీల బ్యాగులను రాయితీపై ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40 శాతం రాయితీతో వేరుశనగ విత్తన పంపిణీ చేస్తుందన్నారు. ఒక క్వింటా పూర్తి ధర రూ.9600కాగా, 40 శాతం రాయితీ 3840 పోను రైతు వాటాగా రూ.5760 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

చిన్నాపిల్లల్లో నిమోనియా వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి వైద్యాధికారి డా॥సుజాత తెలిపారు. ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా మంగళవారం తన ఛాంబర్‌లో ప్రోగ్రాం అధికారి డా॥యుగంధర్‌తో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమోనియా వ్యాధి ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు వ్యాపిస్తుందన్నారు. ఊపిరితిత్తుల్లో అసాధారణ ద్రవం చేరడం వలన శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగిస్తుందన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని తెలిపారు. పిల్లలతో పాటు 60 సంవత్సరాలు పైబడిన వారికి కూడా నిమోనియా ఎక్కువ సోకే ప్రమాదం ఉందన్నారు. దగ్గు, జ్వరం, చాతినొప్పి, గళ్ళ పడడం, చర్మం నీలి రంగులోకి మారడం,బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉంటే నిమోనియా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిన్నపిల్లలకు 6 నెలలు తల్లిపాలు ఇవ్వడం, వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా దీనిని నివారించవచ్చన్నారు. నిమోనియా నివారణ కోసం ఈ నెల 12 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఆశాలు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స, డాక్టర్ గంగాధర్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్ రఫీ, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఒ గంగాధర్, డిఎస్‌వి.రాజు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

రూ.30.05లక్షల అమ్మకాలు నిలుపుదల

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం మండల వ్యవసాయ అధికారి పరిధిలోని అనంతపురం నగరంలో పలు ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ టీమ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎల్.లక్ష్మనాయక్, మండల వ్యవసాయధికారి జె.శశికళ సంయుక్తంగా మంగళవారం నాడు తనిఖీలు చేశారు. బస్టాండ్ సమీపంలోని షాపులను తనిఖీ చేసి అందులో మూడు షాపుల్లో ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్స్ జి-3లు, ఓ -ఫామ్స్ సక్రమంగా లేనందున రూ.30.05 లక్షల విలువజేసే రసాయనిక ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీఏ ఎల్.లక్ష్మనాయక్ మాట్లాడుతూ డీలర్లు రైతులకు సక్రమంగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గౌస్ మోద్దీన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గౌస్ మోద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ తొలి బడ్జెట్ సమావేశంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం 4376 కోట్లు నిధులు కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ లోని మైనార్టీలంతా తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటారని తెలిపారు.గత ప్రభుత్వం మైనార్టీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో మైనార్టీలకు మరింత న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు.

శిక్షణ తరగతులకు అధికారుల దుమ్మా

ప్రజాశక్తి-యల్లనూరు

2025-26 ఆర్థిక సంవత్సరం గ్రామాభివద్ధి ప్రణాళికపై ప్రభుత్వం అధికారులకు రెండు రోజులు శిక్షణ తరగతులను నిర్వహించారు. అదే తరహాలో ప్రభుత్వం ఆయా మండలాల్లోని అన్ని శాఖల అధికారులకు నవంబర్ 12న శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. హాజరు అయిన అధికారులకు మాత్రమే ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, ఇఒఆర్డీ మనోహర్ బాబు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ ఇంజినీర్లు మాత్రమే పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ గిడ్డమ్మకు నివాళి

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు నగదాని జయన్న, ఎన్.సత్య ఎన్.నాగేష్ అమ్మ మాజీ కౌన్సిలర్ నగదాని గిడ్డమ్మ భౌతికకాయాన్ని మంగళవారం నాడు టిడిపి నాయకులు సందర్శించారు. టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణ, పట్టణ అధ్యక్షులు ఎంకె.చౌదరితోపాటు పలువురు నాయకులు ఆమె స్వగహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మాతంగి రాము, జనసేన పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్ పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని బొమ్మగానిపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో నందకిషోర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, మూమెంట్ రికార్డ్, హౌస్ టూ హౌస్ సర్వే, ఎన్‌పిసిఐ సర్వేను పరిశీలించారు. అనంతరం బొమ్మగానపల్లి వంక తండాలో పశువుల షెడ్డుకు సంబంధించిన స్థల పరిశీలన చేశారు. పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆదినారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజస్విని, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, సర్వేయర్ సిద్దేశ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వినోద్ పాల్గొన్నారు.

టమోటా రైతులకు బీమా సౌకర్యం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

రబీలో టమోటా సాగు చేస్తున్న రైతులకు వాతావరణ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు కళ్యాణదుర్గం ఉద్యానధికారి కృష్ణతేజ తెలిపారు. ఆయన ప్రజాశక్తితో ఫోన్లో మాట్లాడుతూ రైతులు ఎకరాకు 1600 రూపాయల ప్రకారం డిసెంబర్ 15 లోపల చెల్లించాల్సి ఉందన్నారు. పంట నష్టపోతే ఎకరాకు రూ.32వేలు బీమా ద్వారా పొందవచ్చన్నారు. టమోటా సాగుకు బ్యాంకు రుణం తీసుకునే రైతులు ఆయా బ్యాంకులో ప్రీమియం చెల్లించాలన్నారు. ఇందుకు సంబంధించి మరిన్న వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణసాగర్ 9912275799 ఫొన్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

వైద్య సిబ్బందిపై ఆరోపణలు తగదు

పామిడి : మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకున్నా వైద్య సిబ్బందిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆధారాలతో ఫిర్యాదు చేస్తే తాము దానిని స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మహేష్, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ కమలాకర్ పాల్గొన్నారు.

అహుడా పదవి ఇవ్వడంపై హర్షం

గుత్తి : ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టిసి.వరుణ్‌కు అహుడా ఛైర్మన్ పదవి ఇవ్వడంపై జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన గుంతకల్లు సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా 15 ఏళ్లపాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టిసి.వరుణ్‌ను గుర్తించి అహుడా ఛైర్మన్ పదవి ఇవ్వడం శుభపరిణామం అన్నారు. పార్టీలో పని చేస్తున్న ప్రతి కార్యకర్తకి జనసేనలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల, పట్టణ అధ్యక్షులు పి.చిన్నవెంకటేశులు, పి.సురేష్, సీనియర్ నాయకులు అశ్వ నాగప్ప, పవర్ శేఖర్, నాగయ్య రాయల్, ధను, మిద్దె ఓబులేసు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

దళితులు, మహిళలపై పెరుగుతున్న దాడులు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప

అనంతపురం ప్రజాపోరులో పాల్గొన్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, మహిళలు, చిన్నపిల్లలపై దాడులు అధికం అయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఓ.నల్లప్ప విమర్శించారు. అనంతపురం నగర న్యూ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రజాపోరు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ ఆఫీస్ సర్కిల్ దగ్గర ప్రారంభమైన ఈ కార్యక్రమం మున్నా నగర్, అంబేద్కర్ నగర్, సంగమేశ్ సర్కిల్ వరకు కొనసాగింది. న్యూటౌన్ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నల్లప్ప పాల్గొని మాట్లాడారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలన్నారు. దళితులు, మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యాలను నియంత్రించాలని కోరారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ట్రూ అప్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల రంగానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి సాగునీటి కాలువలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యవర్గ సభ్యులు గోపాల్, ఇర్ఫాన్, ఏటీఎం నాగరాజు, నల్లప్ప, శంకర్ పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం నగర 1వ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా పోరు యాత్రలో భాగంగా మంగళవారం భగత్ సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో పలు కాలనీలో యాత్ర నిర్వహించారు. చంద్ర హాస్పిటల్, ఆర్టీసీ బస్టాండ్, శ్రీ కంఠం సర్కిల్, కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ పరిసరాల్లో ఇంటింటికీ తిరిగి నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర 1వ కమిటీ నాయకులు వెంకటనారాయణ, ఎన్టీఆర్ శీనా, వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు నందమూరి శీన, నాగరాజు, స్వాతి, కవిత, బంగారు నాగరాజు, నిజాం, కల్లూరు బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపోరు గోడపత్రికలు విడుదల

గుంతకల్లు : ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు గోడపత్రికలను ఆ పార్టీ నాయకులు మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపైన భారాలు వేసిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు అధికం అయ్యాయన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగుతోందని చెప్పారు. వీటన్నింటినీ నిరసిస్తూ ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు తిమ్మప్ప, రాము నాయక్, సురేంద్ర, జాకీర్, ఈరన్న, మోహన్, వెంకటేష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

గుంతకల్లులో పోస్టర్లు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

14న ధర్నాను జయప్రదం చేయండి

రాయదుర్గం: ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున పిలుపునిచ్చారు. మంగళవారం రాయదుర్గంలో పార్టీ నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, తిప్పేస్వామి, నాయకులు రాజు, మారన్న, రామాంజనేయులు, శివ, రాజా, అంజనీ, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమిలినేనితో నీలా స్వామి

రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నీలాస్వామి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నీలాస్వామిని ప్రభుత్వం ఎన్నిక చేసింది. ఈయన ఎన్నికపై టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలాస్వామి టిడిపిలో క్రియాశీల సభ్యులుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. 2019 నుంచి 2021 వరకు పంచాయతీ తెలుగు యువత అధ్యక్షుడిగా రెండేళ్ళ చురుకైన పాత్ర పోషించారన్నారు. 2021 నుంచి ఇప్పటివరకు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా ఉంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గెలుపునకు కృషిచేశారన్నారు. నీలాస్వామి మాట్లాడుతూ తనను ఎన్నిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు, టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములుకు రుణపడి ఉంటానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కురుబల అభివద్ధికి కషి చేస్తానని తెలియజేశారు. అనంతరం పలువురు మండల, తాలూకా నాయకులు నీలాస్వామికి అభినందనలు తెలిపి సత్కరించారు.

కౌలురైతులకూ అన్నదాత సుఖీభవను ఇవ్వండి

కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి, బాల రంగయ్య

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసి వారిని ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి బాల రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లాలోని కౌలు రైతులందరికీ తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. అన్నదాత సుఖీభవను కౌలు రైతులకు అందిస్తామన్న మాటలను బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. పంటలు గిట్టుబాటు లేక, ప్రభుత్వం సాయం అందక ఇప్పటికే జిల్లాలో 40 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ మండలం మోపిడి, ఆమిద్యాల, శింగనమల మండలంలోని కొన్ని గ్రామాల్లో వేరుశనగ పంట పరిశీలన చేస్తే దిగుబడి దారుణంగా ఉందని రైతులు చెబుతున్నారన్నారు. దీనికి తోడు గత సంవత్సరం 42 కిలోల బస్తా రూ.3200 ఉంటే ఈ సంవత్సరం 52కిలోల బస్తా రూ.2,200 మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే అన్ని ప్రాంతాల్లో వేరుశనగ, పత్తి, కంది తదితర పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు ముష్టూరు వెంకటేశు, ప్రసాద్ నాయక్, నరసింహులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కౌలు రైతుసంఘం నాయకులు

ఇండోర్‌స్టేడియం అధికారిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరం అశోక్ నగర్‌లో ఉన్న ఇండోర్ స్టేడియం అధికారిపై టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మున్వర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంఠ బాబు, డిష్ ప్రకాష్, సరిపూటి శ్రీకాంత్‌లు ఇండోర్ స్టేడియం అధికారి షఫీపై ఒకటవ పోలీస్ స్టేషన్లో మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 135కెవి సామర్థ్యం కలిగిన జనరేటర్ దొంగతనానికి గురి అయిందన్నారు. దీనిపై స్టేడియంలో ఉన్న క్రీడాకారులు అధికారిని ప్రశ్నించగా మరమ్మతులకు ఇచ్చినట్టు చెప్పారన్నారు. ఎన్ని రోజులయినా దానిని తేకపోవడంతో అనుమానం వచ్చి క్రీడాకారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,య కార్పొరేటర్ సరిపూటి రమణకు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆరా తీస్తే ఇండోర్ స్టేడియం అధికారి షఫీ దానిని అమ్ముకున్నట్లు తెలిసిందన్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేసి షఫీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విశ్వకర్మ వడ్రంగి సంఘం నూతన కమిటీ ఎన్నిక

షెక్షావలి

బాషా పఠాన్

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణ పరిధిలోని విశ్వకర్మ వడ్రంగి (కార్పెంటర్)సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మంగళవారం వడ్రంగి కార్మికులు స్థానిక బళ్ళారి రోడ్డులో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వడ్రంగి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితాలు మారడం లేదన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా డి.షెక్షావలి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.బాషా పఠాన్, ఉపాధ్యక్షుడుగా జి.షెక్షావలి, కోశాధికారిగా ఎస్.మజూర్ హుస్సేన్, సహాయ కార్యదర్శిగా రాముడుతో పాటు 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎ.నాగరాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నబీరసూల్‌తో పాటు పట్టణంలోని వడ్రంగి కార్మికులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

పుట్లూరు : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పత్తి పంట పంటకోత ప్రయోగాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. వ్యవసాయ అధికారిని కాత్యాయిని ఆధ్వర్యంలో ఎఇఒ హరి ఈ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు చంద్రశేఖర్ రెడ్డి పొలంలో 1.050 కిలోలు, రైతు వెంకట రామిరెడ్డి పొలంలో 1.200 కిలోల దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒ సుధ, విఎస్ఎ సర్ఫరాజ్ పాల్గొన్నారు.

ఎస్‌ఐను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఇటీవల ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర కుమార్‌ను వైసిపి నాయకులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచి శెట్టిగారి మంజునాథ, సీనియర్ నాయకుడు నాగేంద్రప్ప, మాజీ సింగిలివిండో డైరెక్టర్ నింగన్న, జయరాములు, తిప్పేస్వామి, మాజీ డీలర్ మహాత్మరెడ్డి, మల్లేష్, రాజన్న పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం

ప్రజాశక్తి-బెలుగుప్ప

ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పి.హరి ప్రసాద్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.15వేలు విలువజేసే ఎస్ ట్రైప్ ఛైర్స్‌ను విరాళంగా అందించారు. పూర్వ విద్యార్థి హరి ప్రసాద్ రెడ్డిని ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పాఠశాల కమిటీ ఛైర్మన్ రుద్రయ్యలు అభినందించారు.

నేరాల నియంత్రణకు చర్యలు : డీఎస్పీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలో నేరాల నియంత్రణకు అన్ని చర్యలూ తీసుకోవాలని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు తెలిపారు. మంగళవారం ఆయన బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ మండలం కర్నాటక సరిహద్దున ఉన్న నేపథ్యంలో నిఘాను మరింత పెంచాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల స్నేహపూరితంగా వ్యవహరించి వారి సమస్యను తీర్చాలని సూచించారు. ఇటీవల కర్ణాటక వ్యాపారులకు స్థానిక రైతులు వరి ధాన్యంను విక్రయించి డబ్బులు రాక మోసపోయారని, ఇలా మోసాలు చేసే దళారులపై నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నబీరసూల్, ఏఎస్‌ఐ రెడ్డి, జమేదార్‌లు శ్రీనివాసులు, నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి పురపాలక సంఘము

బహిరంగ వేలము ప్రకటన

తాడిపత్రి పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగమునకు చెందిన వాటర్ వర్క్స్ నందు ఈ క్రింద తెలిపిన మెటీరియల్స్, వాహనములు, టైర్లు వేలము కొరకు ఉంచడమైనది.

S.NO.	DESCRIPTION	QUANTITY
1.	1HP, 5HP, 7.5 HP, 10HP, 40 HP Motors	3500 Kgs MS 220 Kgs Copper
2.	CI Materials, Pipes, Bends, Collars	1550 Kgs
3.	Hand Bore Materials	1250 Kgs
4.	MS Pipes, Bends, Valves, Collars and Other Materials	1850 Kgs
5.	Hitachi Dozer	725 Kgs
6.	Old Tyres and Tubes	235 Nos
7.	Mahindra Load King Vehicle	2 Nos
8.	Tractor Vehicle	1 Nos
9.	Appe Auto Vehicle	3 Nos
10.	TATA ACE Vehicle	2 Nos

వేలము వేయు తేది : 16.11.2024 (శనివారము)
ఆఫీసు చిరునామా : కమీషనర్, తాడిపత్రి పురపాలక సంఘము, (ఫోన్.నెం.9849906641)
వేలము వేయు స్థలము : హెడ్ వాటర్ వర్క్స్, అరబిందో స్కూల్ పాఠశాల ప్రక్కన, తాడిపత్రి

సం/- కమీషనర్, తాడిపత్రి పురపాలక సంఘము

వైసిపి నాయకునికి మాజీ ఎంపీ పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎంపీ రంగయ్య

ప్రజాశక్తి- కుందుర్పి

అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం కిమ్స్ సవేరాలో చికిత్స పొందుతున్న బోదనపల్లి వైసిపి సీనియర్ నాయకుడు రామాంజనేయులను మాజీ ఎంపీ తలారి రంగయ్య మంగళవారం పరామర్శించారు. ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు రామాంజనేయులు, జడ్పీటీసీ రాధాస్వామి, సర్పంచి విజయ్‌కుమార్, ఎస్.మల్లాపురం నరసింహప్ప, రుద్రంపల్లి హనుమంతరాయుడు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని 28వ ఎన్నికల వార్డులో వార్డు టిడిపి ఇన్‌ఛార్జి పోరాలు ధనార్జన ఆధ్వర్యంలో మంగళవారం నాడు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని పట్టించుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫకీర్ జావిద్, బిఎల్ఏ గోవర్ధన్, మహేష్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గోవిందవాడ గ్రామానికి చెందిన గాదులింగకు ఇద్దరు భార్యలున్నారు. ఇందులో కురుబ పార్వతి(25) పెద్ద భార్య. మంగళవారం వీరిద్దరూ వారి పొలంలో మొక్కజొన్న పంట తొలగించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో పార్వతి మొక్కజొన్నను తొలగిస్తుండగా భర్త గాదులింగ ట్రాక్టర్‌ను రివర్స్ చేసుకునే క్రమంలో ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో ఆమె అక్కడిక్కడే మరణించింది. కాగా ఈ మరణంపై భిన్నవాదనలు విన్పిస్తున్నాయి. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు.

ద్విచక్రవాహన దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి ప్రాంతంలో ద్విచక్ర వాహనాలను దొంగలించే ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను వివరాలను మంగళవారం నాడు పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ సాయి ప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. తలారి నారాయణ, ముచ్చుకోట పెద్దన్న, తాడిపత్రి పట్టణం దూదేకుల రఫీలు ముఠాగా ఏర్పడి ద్విచక్రవాహనాలను దొంగలించేవారు. రాబడిని సమాచారం మేరకు వీరిని మంగళవారం అరెస్టు చేసి, ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు నామమాత్రం

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శాసన సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 9.8 శాతం నామమాత్రపు నిధులను మాత్రమే కేటాయించడం శోచనీయం అని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య విమర్శించారు. గత బడ్జెట్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ అన్నారు. ఈ నిధులు ప్రభుత్వ విద్యారంగం అభివద్ధికి ఏమాత్రం సరిపోవన్నారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, దానిని తిరిగి పునర్మించే బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి సమయంలో బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యకు నామమాత్రపు నిధులు కేటాయించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల గురించి, 12వ పిఆర్సికి సంబంధించిన అంశాలపై బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. ప్రభుత్వం వీటిపై పునరాలోచించి బడ్జెట్‌లో విద్యారంగం అభివృద్ధికి పూర్తి స్థాయి నిధులను కేటాయించాలని కోరారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో ఐదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేసేలా కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. రూ.2.94లక్షల కోట్లతో ఏ రంగానికి ఎంత ప్రధాన్యత ఇవ్వాలన్నది దానిపై సమతూకం పాటిస్తూ నిధులు కేటాయించారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం లాంటి కీలమైన ప్రాజెక్టులు నిర్మిస్తూనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. అనంతపురం జిల్లాకు గతంలో ఎప్పుడూ లేని విధంగా కేటాయింపులు చేయడం శుభపరిణామం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.1077 కోట్లు గత ప్రభుత్వాలు ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. పట్టణాభివద్ధికి రూ.16,705 కోట్లు కేటాయించారని తెలిపారు. అభివృద్ధి దిశగా బడ్జెట్‌లో నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్ : విశ్వ

ప్రజాశక్తి -అనంతపురం

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను తీవ్రంగా నిరాశ పరిచేలా ఉందని వైసిపి ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. .స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో యాదవ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హరీష్ యాదవ్‌తో కలిసి మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడారు. గతంలో జగన్ హామీలు ఇచ్చినప్పుడు మరో శ్రీలంకలా రాష్ట్రం తయారవుతుందని చంద్రబాబు నాయుడు విమర్శించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు అనేక హామీలు ఇచ్చి, వాటిని ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధికి బూటకపు హామీలిచ్చి నేడు అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్‌పై బడ్జెట్‌లో స్పష్టత లేదన్నారు.

స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్ర బడ్జెట్

మాసూలు చంద్రమోహన్

ప్రజాశక్తి-శింగనమల

స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్ర బడ్జెట్ ఉందని తెలుగుదేశం జిల్లా నాయకులు మాసూలు చంద్రమోహన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ ప్రయోజనం చేకూర్చే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు అతి త్వరలో ఉచిత బస్సు పథకం అమలు జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, చేనేత, కులవత్తులకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు.

కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కె.మంజునాథ్ గౌడ్

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాయదుర్గం పట్టణానికి చెందిన కరేగౌడ్ర మంజునాథ్ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఆరు కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో కురుబ కార్పొరేషన్‌కు సంబంధించి రాయదుర్గం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంజునాథ్ గౌడ్‌ను డైరెక్టర్‌గా నియమించారు. గత ఎన్నికల్లో రాయదుర్గం కూటమి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు గెలుపునకు మంజునాథ్ గౌడ్ విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం కూటమి మిత్రపక్షం తరపున మంజునాథ్ గౌడ్‌కు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవిని ఇచ్చారు. ఈయన నియామకంపై జనసేన నాయకులు, కార్యకర్తలు, కురుబలు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాగల్లి వెంకటేశులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాల్ గ్రామానికి చెందిన నాగల్లి వెంకటేశులు నియమితులయ్యారు. వెంకటేశులు హిరేహాళ్ సర్పంచి గా, ఆయన భార్య పుష్పవతి మండల పరిషత్ అధ్యక్షులుగాను పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో దీర్ఘకాలంగా చురుకుగా పనిచేసిన వెంకటేశులు కు కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేట్ చేయడం పట్ల స్థానిక టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

యాడికి : మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో మంగళవారం నాడు మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. తాడపత్రి న్యాయవాదులు శివరామకృష్ణ, కొండయ్య, ఎంపీడీవో వీర్రాజు, సీఐ ఈరన్న, సిడిపిఒ సాజిదా బేగం, సూపర్‌వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సేవలైన 100, 108, 1930, 1906, 101, 104, 112, 181 నెంబర్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

గ్రామాల అభివృద్ధిపై శిక్షణ

నార్పల, పుట్లూరు మండలాల్లో జరిగిన శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-పుట్లూరు

గ్రామాభివృద్ధిపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు ఎంపీడీవో అలివేలమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. శిక్షకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని తెలియజేశారు. బుధవారం నాడు మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ జిలాన్‌బాషా, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్ ప్రవీణ్, ఉపాధి హామీ ఏపీవో చెన్నకేశవులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు ఎంపీడీవో గంగావతి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామాల సమగ్ర అభివద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఒఆర్‌డి శైలజారాణి, శిక్షకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, మండల వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు, వ్యవసాయ అధికారి చెన్నవీరస్వామి ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ జనార్ధన్, ఏపీఎం తిప్పమ్మ, ఉపాధి హామీ ఏపీవోలు ఎర్రమ్మ, రమేష్, రామారావు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమలత అధ్యక్షతన గ్రామాల అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహ మాట్లాడుతూ గ్రామ అభివద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులకు గ్రామాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ దేవదాస్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ఆదాయ వనరులను గుర్తించి దాని ద్వారా గ్రామాభివృద్ధికి ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యోగానంద రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సంఘాల ప్రతినిధులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దామోదరమ్మ, వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఏపీవో నాంచారమ్మ, ఇంజనీర్ విజయ్, షెక్షావలి అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక మీద రెండురోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభం అయ్యింది. వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాభివృద్ధిపై చర్చించారు.

పామిడి : గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ప్రణాళికలపై అధికారులకు ఎంపీడీవో త్యేజోష్ణ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ కృష్ణకుమార్‌తో పాటు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని జెసి.దివాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల అభివద్ధి అధికారి నరసింహారెడ్డి మంగళవారం అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల సమగ్ర అభివద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో మండల వివిధ శాఖల ఇంజినీర్లు వరప్రసాద్, ఆంజనేయులు, ఏవో మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఏపీవో పుల్లారెడ్డి, పశు వైద్యాధికారి కమలమ్మ, డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం అబ్దుల్ కలీల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో భరోసా

ప్రజాశక్తి-పామిడి

టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకూ రూ.5లక్షల బీమా కల్పిస్తూ భరోసా ఉంటుందని మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల ప్రకారం మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో తన సొంత ఖర్చులతో 50 మందికి టీడీపీ సభ్యత్వాలను నమోదు చేయించామన్నారు. 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. రూ.10 వేలను మట్టి ఖర్చుల కింద పార్టీ అందిస్తుందని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-బెళుగుప్ప

బెలుగుప్ప మండలంలో ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెజిబివి ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలన్నారు. మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, మండల సీనియర్ నాయకులు యు.ఇమామ్ సాహెబ్, గంగాధర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయండి



సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎంపీ అంబిక

పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేంద్ర, రాష్ట్రం నిధులతో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర నిధులతో జరుగుతున్న వివిధ రకాల పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలు కోరిన పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలియజేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, బీటీ రోడ్లు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు, కమ్యూనిటీ భవనాల పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌ఈ పీఆర్ సలీం, పీఆర్ ఈఈ ప్రభాకర్, డిఈలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అనంతపురం ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు నగరంలోని పాత ఊరుకు చెందిన నాగలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రూ.30వేలను పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదలందరికీ అత్యుత్తమ వైద్యం అందజేసేందుకు సీఎంఆర్ఎఫ్ కింద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చినటువంటి చెక్కులను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

గుత్తిలో నిర్వహించిన ఎయిడ్స్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు చెందిన టిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిటిసి కౌన్సిలర్ వెంకటేశులు, టిఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి.రమేష్ హెచ్ఐవి రాకుండా ఉండేందుకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్టు సిబ్బంది సందీప్ కుమార్, ఎఎన్ఎం ఎన్.కవిత, ఓఆర్ డబ్ల్యులు డి.కష్ణవేణి, జి.రాధాకుమారి, జి.లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి అని రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ తెలియజేశారు. మంగళవారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాల వద్ద ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగజ్యోతి, రాధా శ్వేత, వరలక్ష్మి, కిరణ్ కుమార్, నీలావతి పాల్గొన్నారు.

అపార్ ఇబ్బందులను తొలగించండి

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆఫర్ ఇబ్బందులను తొలగించి పరిష్కారం చూపాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆపార్ సమస్య విషయంపై ఉరవకొండ తహశీల్దార్ మహబూబ్ బాషా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్, టిసిలో ఉన్న తప్పిదాలను మార్చడానికి ఉరవకొండలో ఆధార్ సెంటర్లు ఉన్నా ఏమాత్రం ఫలితం లేదన్నారు. అనంతపురం,గుంతకల్లు,విజయవాడ,హైదరాబాదుకు వెళ్లాలని ఆధార్ సెంటర్ నిర్వాహకులు సూచిస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి స్థానికంగానే ఈ తప్పులను సరి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సాకే.సురేంద్ర, రాము, ఎమ్మెస్ఎఫ్ నాయకులు నాగరాజు, వేణు, అశోక్, జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే.పురుషోత్తం పాల్గొన్నారు.

నాణ్యమైన నారును విక్రయించాలి

ప్రజాశక్తి-బెలుగుప్ప

రైతులకు నాణ్యమైన విత్తన నారును విక్రయించాలని నర్సరీల నిర్వాహకులకు ఉద్యాన శాఖ అధికాకారి ఎం.కృష్ణ సూచించారు. మంగళవారం కళ్యాణదుర్గం డివిజన్ ఉన్న నర్సరీలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ రిజిస్టర్లు, ధరల నారు పట్టికను నర్సరీ బయట తెలియజేయాలన్నారు. నారు కొన్న రైతులకు రసీదును ఇవ్వాలని సూచించారు. అధిక ధరలు, నాసిరకం నారును అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఉద్యాన సిబ్బంది పాల్గొన్నారు.

పి.యాలేరులో 'పొలంపిలుస్తోంది'

ఆత్మకూరు : మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రవి, వ్యవసాయ అధికారి జి.సుచరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఈ పంట, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వీటిని చేయించుకున్న వారికే ప్రభుత్వం సాయం అందుతుందన్నారు.

అనంతపురం రూరల్ మండలంలో

అనంతపురం : అనంతపురం రూరల్ మండలం పరిధిలోని అక్కంపల్లి, రాచనపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏఈవో మురళికృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. పత్తి, చీని పంటల్లో తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తెలియజేశారు. ఉద్యాన శాఖ విస్తరణాధికారి రామాంజనేయులు మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైక్రో ఇరిగేషన్ అధికారి హరిత మాట్లాడుతూ డ్రిప్పు, స్ప్రింక్లర్లను సబ్సిడీతో పొందాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్‌లో కంది పంటకు ఆశించే తెగుళ్ల నివారణకు కోసఆసిఫేట్ 1.5 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు శివశంకర్, రైతులు పాల్గొన్నారు.

గడేకల్‌లో...

ఉరవకొండ : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. రైతులతో కలిసి వ్యవసాయ అధికారులు కంది పంటను పరిశీలించారు. పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీ,ఎస్టీలకు న్యాయం

అనంతపురం కలెక్టరేట్ : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పాలనలోనే దళిత, గిరిజనుల సంక్షేమం, అభివద్ధి సాధ్యం అవుతుందని టిఎన్ఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కతజ్ఞతలు తెలిపారు. పెన్నార్ భవన్ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనరసింహ, జిల్లా కార్యదర్శి బిసి.శివకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.